# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 16.09.2025 | 24 క్యారెట్లు 9,88.000 | కిలో వెండి 9,88.000 | 30°C | సంపుటి:3 | సంచిక:258

www.vishalabharati.com


# దిగొచ్చిన ట్రంప్

భారత్‌కు అమెరికా వాణిజ్య ప్రతినిధి

ప్రపంచ దేశాలపై టారిఫ్ బాంబులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

తర్వాత దేశాలతో వాణిజ్య చర్చలు

భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు

రష్యా నుంచి చమురు దిగుమతులు

మరో 25 శాతం అదనపు సుంకాలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ప్రపంచ దేశాలపై టారిఫ్ బాంబులు విసిరిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ తర్వాత ఆ దేశాలతో వాణిజ్య చర్చలు జరిపి.. ఒప్పందాలు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు వేసిన ట్రంప్.. రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటున్నందుకు గానూ.. ఆ తర్వాత మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఈ నేపథ్యంలోనే భారత్‌పై పదే పదే ట్రంప్, ఆయన కార్యవర్గం బెదిరింపులకు దిగుతూనే ఉంది. ఈ క్రమంలోనే భారత్‌తో వాణిజ్య చర్చలు అప్పుడూ, ఇప్పుడూ అని ట్రంప్ కాలయాపన చేస్తున్న తరుణంలో తాజాగా కీలక పరిణామం చోటు

మిగితా 2లో

# రాష్ట్రమంతా జిల్ జిల్ జిగేల్

రాష్ట్రంలో వీధి దీపాల నిర్వహణ

టెండర్లు పిలవాలని సీఎం ఆదేశం

మొత్తం 7.50 లక్షల లైట్లు

వీధి దీపాలకు సోలార్ పవర్

కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం

రాష్ట్రమంతా ఎల్ఈడీ వీధి దీపాలు

గ్రామాల్లో కొత్త ఎల్ ఈడీ లైట్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో వీధి దీపాల నిర్వహణ కోసం టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్ ను వినియోగించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి అని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని, రాష్ట్రం లోని అన్ని వీధి దీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి, ఏఐ తో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎంపీడిఓ స్థాయి అధికారి పర్యవేక్షణ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రమంతా ఎల్ ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగితా 2లో





# ప్రభుత్వానికి దెబ్బ మీద దెబ్బ!

*తెలంగాణ ప్రభుత్వాన్ని సమస్యలు చుట్టుముడుతున్నాయి. బిల్లుల బకాయిలు పేరుకుపోతూండటంతో అందరూ.. తమ సేవల్ని నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ వంటి ఉన్నత విద్యా సంస్థలు నిరవధిక బంద్ ప్రారంభించాయి. అదే సమయంలో, ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేట్ ఆస్పత్రులు తమకూ బకాయిలు పెరిగిపోయాయని తాము కూడా సేవల్ని నిలిపివేస్తామని ప్రకటించారు.*




సమస్యలో తెలంగాణ ప్రభుత్వం

పేరుకుపోతున్న బకాయిలు

సేవల్ని నిలిపివేసేందుకు సిద్ధం

విద్యా సంస్థలు నిరవధిక బంద్

ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ నిలిపివేత

రూ. 8,000 కోట్లు వరకూ పెడింగ్

2

# బండిని కోర్టుకు లాగిన కేటీఆర్



బండి సంజయ్‌పై కేటీఆర్ సిరీయస్

సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా

ఆగస్టు 8న తప్పుడు వ్యాఖ్యలు

మీడియాలు విస్తృతంగా ప్రసారం

న్యాయవాది ద్వారా ఈ పిటిషన్

బహిరంగ క్షమాపణ చెప్పాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా సంస్థలపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా

మిగితా 2లో

# నా తడాఖా చూపిస్తా



కేటీఆర్ పరువు నష్టం దావా కేసు

బండి సంజయ్ స్పందించారు

తనను బెదిరించే యత్నం

ఫోన్లను కేటీఆర్ ట్యాప్ చేయించారు

ఆగస్టులో కేటీఆర్ లీగల్ నోటీసులు

రూ.10 కోట్లకు పరువు నష్టం దావా

2

# జూబ్లీహిల్స్‌పై కవిత కన్ను

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరు

రసవత్తరంగా మారే అవకాశం

అజారుద్దీన్‌ను ఎంపిక చేసి కాంగ్రెస్

బీఆర్ఎస్ ఆసక్తికర మలుపు

కవితతో పీజేఆర్ తనయుడు భేటీ

కేటీఆర్ రంగంలోకి దిగారు

2



# 4 రోజులు వానలే వానలు

బంగాళాఖాతంలో అల్పపీడనం

తెలంగాణలో జోరు వానలు

హైదరాబాద్‌లో కుండపోత

ముగ్గురు వ్యక్తులు మృతి

చాలా జిల్లాలో అధిక వర్షం

అల్లుడు మామ గల్లంతు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో జోరు వానలు పడుతున్నాయి. హైదరాబాద్‌లో కురిసిన కుండపోత వాన విధ్వంసం సృష్టించింది. ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరోవైపు గుంటూరులో కూడా వాన బీభత్సం సృష్టించింది. ఇలాంటి పరిస్థితి మరో నాలుగు రోజుల పాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**గుంటూరులో క్లౌడ్ బరస్ట్...**

ఏపీలో మరో నాలుగు రోజులపాటు ఇలాంటి పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. మోస్తరు నుంచి భారీ వర్షాలు, పిడుగులు పడతాయని, గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని మెసేజ్‌ల రూపంలో అందిస్తామని గమనిస్తూ ఉండాలని వివరించింది.

**నిండుగా జలాశయాలు...**

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఏపీలో ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 26 గేట్లను ఎత్తి 2 లక్షలపైగా క్యూసెక్కులనీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం

మిగితా 2లో



# మానవ మృగానికి 21 ఏళ్ల జైలు

చిన్నారులపై లైంగిక దాడులు

రోజు రోజుకు అధికమవుతున్నాయి

చిన్నాపెద్దా అన్న తేడా లేదు

కామాంధులు రాక్షసత్వంగా

దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు

నల్గొండ పోక్సో కోర్టు సంచలనం

చిట్యాల స్టేషన్ పరిధిలో ఘటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సమాజంలో రోజురోజుకూ మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు అధికంగా జరుగుతున్నాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. ఆడపిల్ల అయితే చాలు అన్నట్లుగా మృగాళ్లా దారుణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ,

మిగితా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
14.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం

హైదరాబాద్: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం నెలకొంది. బకాయిలు చెల్లించని కారణంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలను నిలిపివేస్తున్నట్టు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ఈ ప్రకటన వెలువడిన తర్వాత సోమ వారం ప్రభుత్వం రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు పునరాలోచనలో పడినట్లు తెలిసింది. కొన్ని యాజమాన్యాలు బంద్ కొనసాగించాలని భావిస్తుండగా, ప్రభుత్వంతో గొడవ ఎందుకు అనే ధోరణిలో మరికొన్ని యాజమాన్యాలు ఉన్నట్లు సమాచారం. అయితే అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ మాత్రం మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలు నిలిపివేస్తామని తెలిపారు. రూ.100 కోట్లు ఇస్తే ఎలా?: ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 1 నుంచి సేవలు నిలిపివేస్తున్నట్టు గత నెల 25న నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ప్రభుత్వం పిలిపించి మాట్లాడడంతో పాటు బకాయిలు చెల్లిస్తామంటూ హామీ ఇవ్వడంతో సేవల నిలిపివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

GENERAL NEWS

# దిగొచ్చిన ట్రంప్

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుంది. అమెరికాకు చెందిన ప్రతినిధుల బృందం.. భారత్‌లో అడుగుపెట్టనుంది. రేపట్నుంచి.. భారత్-అమెరికా వాణిజ్య చర్చలు జరగనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. అమెరికా ప్రధాన మధ్యవర్తి, వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్.. సోమవారం రాత్రికి భారత్‌కు చేరుకోనున్నారు. భారత వాణిజ్య శాఖ స్పెషల్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్‌తో బ్రెండన్ లించ్.. చర్చలు జరపనున్నారు. ఈ క్రమంలోనే గత కొన్ని నెలలుగా.. మధ్యంతర వాణిజ్య ఒప్పందం కోసం.. భారత్, అమెరికాలు చర్యలు జరుపుతూనే ఉన్నాయి. అయితే.. భారత్‌కు వ్యవసాయ, పాల ఉత్పత్తుల రంగాలు చాలా కీలకమైనవి కావడంతో.. వాటిని అమెరికాకు అందుబాటులోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. భారతదేశంలో ఈ రెండు రంగాలు అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తుండటంతో.. ఏదైనా నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందని నరేంద్ర మోదీ సర్కార్ ఆచితూచి అడుగులు వేస్తోంది.

ఈ క్రమంలోనే భారత్‌పై అమెరికా సుంకాలు విధిస్తుండగా.. తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే తమ విధానం ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రులు, ప్రభుత్వ వర్గాలు చెబుతూ వస్తున్నాయి. భారత్‌లోని పాల ఉత్పత్తిదారులు, రైతులకు నష్టం కలిగించేలా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. అదే సమయంలో దానికి ప్రతిఫలంగా ఎలాంటి సమస్య ఎదురైనా దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామంటూ అమెరికా సుంకాలపై పరోక్షంగా స్పందించారు. ఈ నేపథ్యంలోనే భారత్, అమెరికా వాణిజ్య చర్చలపై తీవ్ర ప్రతిష్టంభన ఎదురైంది. రెండు దేశాల మధ్య వాణిజ్యపరంగా తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ.. ఇరు దేశాల నాయకులు సానుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఇటీవల డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ.. ట్రంప్ అభిప్రాయాలను తాను పూర్తిగా గౌరవిస్తానని.. భారత్-అమెరికా బంధం చాలా బలమైందని గుర్తు చేశారు. ఇక మోదీ మాటలకు స్పందించిన ట్రంప్.. మోదీతో తనకు ఉన్న బంధం చాలా ప్రత్యేకమైందని.. ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని వైట్ హౌస్‌లో మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో ప్రారంభమైన ఈ వాణిజ్య చర్చల మొదటి దశను.. అక్టోబర్-నవంబర్ నాటికి పూర్తి చేయాలని భారత్, అమెరికా రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరగనున్న చర్చలు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్తాయో చూడాల్సి ఉంది.

# 4 రోజులు వానలే వానలు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి కూడా భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం, ధవళేశ్వరం, పోలవరం వద్ద స్థాయిని ప్రవహిస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో ఇటు శ్రీకాకుళం నుంచి అటు చిత్తూరు వరకు వానలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చెదురుమదురు జల్లులు పడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కుమ్మేస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు జిల్లాలో పడిన వాన బీభత్సం సృష్టించింది. రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. 15సెంటీమీటర్ల వాను లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా ప్రాంతాల్లో రెండు నుంచి మూడు అడుగుల నీరు నిలిచిపోయింది.

**తెలంగాణలో వాతావరణం-**

**హైదరాబాద్‌లో కుండపోత...**

తెలంగాణలో పరిస్థితి కూడా అలానే ఉంది. ఆదివారం చాలా జిల్లాలో వర్షం కుమ్మేసింది. ముఖ్యంగా హైదరాబాద్‌లో కురిసిన వాన అతలాకుతలం చేసింది. మరో మూడు రోజుల పాటు ఇలాంటి వర్షాలు కురుస్తాయని జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో కురిసిన వాన తీవ్ర విషాదం నింపింది. ఆసిఫ్‌నగర్ అఫ్జల్‌సాగర్‌లోని మంగారుబస్తీలో అల్లుడు మామ గల్లంతు అయ్యారు. విషయం తెలుసుకొని అధికారులు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో మరో విషాదం చోటు చేసుకుంది.ప్రహరీ గోడ కూలి ఒకరు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని వీ కన్వెన్షన్ హాల్ పహారి గోడ సోమవారం ఉదయం తెల్లవారుజామున కూలింది. దీంతో గోడకు అనుకొని అపర్ణ ఆర్ఎంసి కంపెనీలో పని చేస్తున్న కార్మికులు షెడ్ల వేసుకొని నివాసం ఉంటున్నారు. ఒక్కసారిగా షెడ్లపై గోడ కూలడంతో అందులో నిద్రిస్తున్న కార్మికులలో పై పడడంతో ఒకరు మృతి చెందగా మరో ఐదుగురికి గాయాలయ్యాయి. మృతుడు ఒడిశాకు చెందిన గగన్ (50) గా పేట్ బషీరాబాద్ పోలీసులు గుర్తించారు. గాయాలైన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

# మానవ మృగానికి 21 ఏళ్ల జైలు

(మొదటిపేజీ తరువాయి)

దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా ఇలాంటి ఘటనలు మాత్రం జరగకుండా ఆగడం లేదు. ఈ క్రమంలో తాజాగా నల్గొండ జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పును వెల్లడించింది. నిందితుడికి 21 ఏళ్ల శిక్ష, 30 వేల జరిమానా ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. అలాగే బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పును వెల్లడించింది. పోక్సో కేసులో నిందితుడికి 21 ఏళ్ల శిక్ష, 30 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అలాగే బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. ఈ ఘటన 2018లో చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. 2018 లో ఎనిమిదేండ్ల బాలికపై రాములు అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అదే ఏడాది అతడిపై చిట్యాల పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే 2022 నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. తాజాగా విచారణ అనంతరం కోర్టు తీర్పును వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం సంతృప్తిని వ్యక్తం చేసింది. ఇక గత ఏడాది కాలంగా 19 మంది కామాంధులకు కఠిన కారాగార శిక్ష విధించారు. మరోవైపు మహిళలను వేధింపులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇక ఇటీవల నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో జరిగిన ఘటన ఇప్పుడు సంచలనం రేపుతోంది. నకిరేకల్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న మామిడి శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు గత కొన్నాళ్లుగా అదే స్కూల్లో చదువుతున్న ఒక బాలికను తీవ్రంగా టార్చర్ చేస్తున్నాడంటూ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. చిన్నారికి లైంగికంగా వేధిస్తున్నాడంటూ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన స్థానికంగా పెద్ద చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నా తడాఖా చూపిస్తా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా కేసుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. పరువు నష్టం దావా వేసి తనను బెదిరించేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని, తాను న్యాయపరంగానే ఎదుర్కొంటానని బండి సంజయ్ తెలిపారు. కేటీఆర్ లాగా దావాలు వేయాలంటే తాను అనేక కేసులు వేయవచ్చని.. కానీ, తాను ఎవరినీ బెదిరించేందుకు దావాలు వేయనని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేల ఫోన్లు, తన కుటుంబసభ్యుల ఫోన్లను కేటీఆర్ ట్యాప్ చేయించారని గతంలో బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ ఆరోపణలపై ఈ ఏడాది ఆగస్టులో కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. బండి సంజయ్ నుంచి నోటీసులకు రిప్లై రాకపోవడంతో తాజాగా సిటీ సివిల్ కోర్టులో కేటీఆర్ రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. బండి సంజయ్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పరువు నష్టం దావాపై బండి సంజయ్ బదులిచ్చారు. పరువు నష్టం దావా వేసినంత మాత్రాన తాను భయపడనని, న్యాయపరంగానే ఎదుర్కొంటానని మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. దమ్ముంటే కుటుంబసభ్యులతో సహా దేవుడు సన్నిధికి రమ్మని సవాల్ విసిరానని.. కేటీఆర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. అమెరికాలో కేటీఆర్ ఎవరితో ఉన్నారో తనకు తెలుసని, అయితే తాను వ్యక్తిగత ఆరోపణలు చేయనని బండి సంజయ్ అన్నారు. ఈ కేసుతో తెలంగాణలో బీజేపీ–బీఆర్ఎస్ వాగ్వాదం మరింత తీవ్రమైంది. ఒకవైపు బండి సంజయ్ తాను ఎప్పటికీ భయపడనని, కేసులు పెట్టినా వెనుకడుగు వేయనని చెబుతుండగా, మరోవైపు కేటీఆర్ తన పరువును కాపాడుకోవడమే లక్ష్యమని అంటున్నారు. బీజేపీ వర్గాలు దీన్ని కేటీఆర్ భయానికి నిదర్శనంగా వ్యాఖ్యానిస్తుండగా, బీఆర్ఎస్ నేతలు మాత్రం కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి నిరాధార ఆరోపణలు చేయడం అనాగరికం అని కౌంటర్ చేస్తున్నారు.

# ప్రభుత్వానికి దెబ్బ మీద దెబ్బ!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




ఫీజు రీఎంబర్స్‌మెంట్ రాలేదని కాలేజీల బంద్.. తెలంగాణలోని ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, నర్సింగ్ కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 8,000 కోట్లు వరకూ పెడింగ్ ఉన్నాయి. వీటిని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాలేజీలు నిరవధిక బంద్ పాటిస్తున్నాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్స్ , ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల ఫెడరేషన్ ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి.

**ఆస్పత్రుల బకాయిల కోసం ఆరోగ్యశ్రీ సేవలు బంద్...**

ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయకపోవడం, స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం వల్ల కాలేజీలు జీతాలు, ఇతర ఖర్చులు చెల్లించలేకపోతున్నాయి. తెలంగాణ వ్యాప్తం 12 లక్షల మంది విద్యార్థులు క్లాసులు జరగకపోవడం వల్ల కష్టాలు ఎదుర్కొంటున్నారు. కొ చర్చలు జరిగినా ఫలితం లేకపోవడంతో యాజమాన్యాలు బంద్‌కు వెళ్లాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యలపై మంత్రులతో సీఎం రేవంత్ చర్చలు జరిపారు. కాలేజీలకో ఎంతో కొంత నిధులు సర్దుబాటు చేస్తేనే వారు కాలేజీలు మళ్లీ ప్రారంభించే అవకాశం ఉది.

**ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం...**

అదే సమయంలో ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రులు మంగళవారం నుంచి సేవలను ఆపేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం రూ. 1400 కోట వరకూ బకాయి ఉందని .. వాటిని చెల్లించకపోవడం, ప్యాకేజీ రేట్లు రివైజ్ చేయకపోవడం, MoUలు మార్చకపోవడం వల్ల ఆస్పత్రులకు సమస్యలు వస్తున్నాయి. . చిన్న, మధ్యస్థ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ రోగులపై 75-85 శాతం ఆధారపడి ఉంటాయి, డబ్బులు రాకపోతే మూసివేయాల్సి వస్తుందని అంటున్నారు.

**ఆర్థిక సమస్యల్లో ఉన్నా తెలంగాణ ప్రభుత్వం...**

అటు కాలేజీలు సమ్మెలోకి వెళ్లాయి.. ఇటు ఆరోగ్యశ్రీ బకాయిల కోసం ఆస్పత్రులూ అదే దారిలో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించడం తెలంగాణ ప్రభుత్వానికి అత్యవసరంగా మారింది. ఈ రెండు సమస్యలు సామాన్య ప్రజలను ప్ర భావితం చేసేవే. సాధారణంగా ప్రభుత్వాలు.. ఈ రంగాల్లో ప్రభుత్వం తరపున ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్న అంశంలో కొన్ని బకాయిలు ఉంటూనే ఉంటాయి. ఎప్పటికప్పుడు ఎంతో కొంత చెల్లిస్తూ ఉంటాయి ప్రభుత్వాలు. అవి కూడా చెల్లించకపోవడం.. బకాయిలు పెరిగిపోతూడంటంతో.. ఆయా కాలేజీలు, ఆస్పత్రుల నిర్వహణ కూడా రిస్క్ లో పడుతోంది. అందుకే సమ్మె ఆలోచనలు చేస్తున్నారు.

# రాష్ట్రమంతా జిల్ జిల్ జిగేల్

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభాగాలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎల్ ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ ఈడీ డ్యాష్‌బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్ కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాగే రాష్ట్రంలో అన్ని ఎల్ ఈడీ లైట్లను హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ ఈడీ లైట్లు, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ నివేదించింది. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని చెప్పారు. కొత్తగా ఎల్ ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్ ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించాలని చెప్పారు. ఎల్ ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్‌ల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందున, సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బండిని కోర్టుకు లాగిన కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)



వేశారు. 2025 ఆగస్టు 8న బండి సంజయ్ "తప్పుడు, అసభ్యకరమైన, నిరాధారమైన" వ్యాఖ్యలు చేశారని.. వాటిని ఆయా మీడియాలు విస్తృతంగా ప్రసారం చేశాయని కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్ తన న్యాయవాది ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేశారు. చేశారు, రూ.10 కోట్ల నష్టపరిహారం, బహిరంగ క్షమాపణతో పాటు పరువు నష్టం కలిగించే కంటెంట్ తొలగించాలని పిటిషన్‌లో కోరారు. విచారణ జరిపిన కోర్టు 15వ తేదీన విచారణకు రావాలని సమన్లు జారీ చేసింది. బండి సంజయ్ వ్యాఖ్యలలో తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్, ఆర్థిక అవకతవకలు, కేటీఆర్‌ను డ్రగ్స్ వాడకంతో ముడిపెట్టి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు రాజకీయ కక్షతో గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించినవని కేటీఆర్ భావిస్తున్నారు. ఈ ఆరోపణలు చేసిన తర్వాత 2025 ఆగస్టు 11న కేటీఆర్ లీగల్ నోటీసు పంపినప్పటికీ, బండి సంజయ్ బేషరతు క్షమాపణ చెప్పడానికి నిరాకరించారు, దీంతో కేటీఆర్ సివిల్ కోర్టును ఆశ్రయించారు.

**బండి సంజయ్ ఏమన్నారంటే?**

కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీని దుర్వినియోగం చేసి, వేలాది ఫోన్‌లను ట్యాపిగ్ చేశారు. అందులో రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిలతో పాటు సొంతం కుటుంబ సభ్యుల ఫోన్‌లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తర్వాత మరో ప్రెస్ మీట్‌లో కేటీఆర్ డ్రగ్స్ వాడకం , ఫోన్ ట్యాపింగ్‌లో పాల్గొన్నారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలు "బాధ్యతారహితమైనవి, ఆధారాలు లేనివి, గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసినవి" అని కేటీఆర్ కోర్టుకు చెప్పారు. కేటీఆర్ ఇచ్చిన లీగల్ నోటీసుకు బండి సంజయ్ అక్టోబరు 29న స్పందించారు. ఆరోపణలను "తప్పుడు, దురుద్దేశపూరితం" అని తిరస్కరించారు. తాను కేటీఆర్ పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదని, ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అవినీతి గురించి మాత్రమే మాట్లాడానని వాదించారు. తాను భయపడేదిలేదని ప్రకటించారు.

**పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్న ప్రధాన డిమాండ్లు...**

బండి సంజయ్ నుంచి బేషరతు, బహిరంగ క్షమాపణ, పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచురించకుండా లేదా ప్రసారం చేయకుండా నిందితులను నిరోధించే కోర్టు ఉత్తర్వులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, మీడియా పోర్టల్‌ల నుంచి పరువు నష్టం కలిగించే కథనాలు, వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించడం. రూ.10 కోట్ల నష్టపరిహారం. 15వ తేదీన బండి సంజయ్ కోర్టుకు హాజర్వాల్సిఉంది. అయితే హాజరవుతారా లేదా అన్నది బండి సంజయ్ లీగల్ టీమ్ డిసైడ్ చేసే అవకాశం ఉంది.

# జూబ్లీహిల్స్‌పై కవిత కన్ను

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరు రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. అభ్యర్థి దాదాపు ఖాయం అయ్యాడనుకున్న తరుణంలో.. మహమ్మద్ అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీకి ఎంపిక చేసి కాంగ్రెస్ ట్విస్ట్ ఇచ్చింది. అక్కడి నుంచి అభ్యర్థి ఎంపిక విషయంలో మళ్లీ మల్లాగుల్లాలు పడుతూ మొదటికొచ్చింది. ఈలోపు.. బీఆర్ఎస్ రాజకీయం ఆసక్తికర మలుపు తిరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతనే అభ్యర్థిగా ప్రొజెక్టు చేస్తూ నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా నేతలతో ఆయన వరుసగా భేటీ అవుతున్నారు. ఎలాగైనా ఈ ఉప ఎన్నికలో నెగ్గి.. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందర హైదరాబాద్‌లో తమ బలం ఏమాత్రం తగ్గలేదని రాజకీయ ప్రత్యర్థులకు చూపించాలని ఆయన భావిస్తున్నారు. ఈలోపు.. సోమవారం ఓ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ మాజీ నేత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పీజేఆర్ తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పీ విష్ణువర్ధన్ రెడ్డి భేటీ అయ్యారు. ఇద్దరూ అరగంటకు పైగా చర్చ జరపడంతో జూబ్లీహిల్స్ టికెట్ కోసమేననే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. పీ జనార్దన్ రెడ్డి తనయుడు పీ విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి మరణానంతరం 2008లో జరిగిన ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆపై 2009లో జూబ్లీ హిల్స్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో బీఆర్ఎస్‌లో చేరారు. అయితే జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోవచ్చనే సంకేతాల నడుమ.. ఆయన కవితతో భేటీ అయ్యారన్నది తాజా ఊహాగానాల సారాంశం. అయితే.. ఈ పుకార్లకు విష్ణు ఫుల్‌స్టాప్ పెట్టారు. పెద్దమ్మ తల్లి దసరా నవరాత్రి వేడుకలకు కవితకు ఆహ్వాన పత్రిక అందించడానికే వచ్చినట్లు చెప్పారాయన. "కేటీఆర్‌తోనే నా ప్రయాణం. ఎప్పుడు నేను ఇదే చెబుతా. కేటీఆర్‌కు ప్రమోషన్ ఉంటుంది.. నాకూ ప్రమోషన్ ఉంటుంది" అని ప్రచారాన్ని మాజీ ఎమ్మెల్యే విష్ణు తోసిపుచ్చారు. ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందంటూ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే ఈ పరిణామంతో తీవ్రంగా కలత చెందిన ఆమె.. పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆ ప్రెస్‌మీట్‌లో ఆమె సంచలన ఆరోపణలే చేశారు. వేరే పార్టీలో చేరిక.. సొంత పార్టీ గురించి స్పష్టత ఇవ్వని ఆమె.. ఇక నుంచి రాజకీయంగా ఏ కార్యక్రమం చేపట్టినా కేసీఆర్ ఫొటోతోనే ముందుకు సాగుతానని ఆమె ప్రకటించడం గమనార్హం.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం
16.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com

3

vishalabharathi Telugu Daily

GENERAL NEWS




# అక్రమ మట్టి రవాణా పట్టివేత.

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

హయత్‌నగర్ పోలీసులు అక్రమ మట్టి రవాణాను అడ్డుకొని ఒక టిప్పర్ లారీని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, గత రాత్రి (14.09.2025) రాత్రి 11:50 గంటల సమయంలో కోహెడ గ్రామ అవుట్‌స్కర్ట్స్ సర్వీస్ రోడ్‌పై పహారా నిర్వహిస్తున్న పోలీసులు టిఎస్07యుయన్ 5399 నంబర్ గల టిప్పర్ లారీని ఆపి తనిఖీ చేశారు. ఆ లారీలో మట్టి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తేలింది. డ్రైవర్ ఎన్. దయాకర్ రెడ్డి (%వా/శీ% బాల్ రెడ్డి, ఉమర్ ఖాన్ గూడ, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం)గా పోలీసులు గుర్తించారు. అనంతరం వాహనాన్ని స్వాధీనం చేసుకొని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తహసీల్దార్‌కు తెలియజేయగా, అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ బి. సుదర్శన్ రెడ్డి 15.09.2025 మధ్యాహ్నం 4 గంటలకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా హయత్‌నగర్ పోలీసులు క్రైమ్ నం. 1030/2025, యు/ఎస్ 379 ఐపీసీ మరియు మైన్స్ %డ% మినరల్స్ (డెవలప్మెంట్ %డ% రెగ్యులేషన్) చట్టం, 1957 సెక్షన్ 21(1) కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలి.



**తిరుమలగిరి, విశాలభారతి:** అగ్రికల్చర్ అధికారులు షాప్ యజమానులు వీరంతా కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారు. యూరియా కొరత ఏర్పడి రైతులు యూరియా కోసం గంటల తరబడి ఎండలు సైతం లెక్కచేయకుండా ఆకలైనా దూపైన లైన్లో నిలబడి ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు. గత ప్రభుత్వంలో లేని ఏరియా కొరత ఈ ప్రభుత్వంలో ఎందుకు ఏర్పడిందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్ , వెంకన్న,కనుక అశోక్, ఎల్లా గౌడ్,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:



అబ్దుల్లాపూర్‌మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలిజగూడ గ్రామం సమీపంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25 ఏళ్ల యువతి రల్లకట్వ సౌమ్యారెడ్డి మృతి చెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి.సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామానికి చెందిన రల్లకట్వ వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె సౌమ్యారెడ్డి (ప్రైవేట్ ఉద్యోగి, ఇన్ఫోసిస్) తన స్నేహితులు నందకిషోర్, వీరేంద్ర, ప్రణీష్, సాగర్, అర్వింద్, ఝాన్సీ, శ్రుతితో కలిసి సరల మైసమ్మ ఆలయానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. వీరంతా ఇన్నోవా క్రిస్టా కారులో TS-07-FQ-3399) హైదరాబాద్ బయలుదేరారు. సాయంత్రం సుమారు 7.30 గంటలకు ఓఆర్ఆర్‌లో Exit-10 (బొంగులూరు) వద్ద నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తుండగా, బాలిజగూడ సమీపంలో కారు అతివేగంగా వెళ్లి అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి ఎదురు దారిలోని పెద్ద అంబర్ పేట్ వైపు పడిపోయింది. దీంతో ప్రయాణికులందరికీ తీవ్ర రక్తస్రావ గాయాలు అయ్యాయి.గాయపడిన వారిని తొలుత హయత్‌నగర్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి తీవ్రంగా గాయపడిన సౌమ్యారెడ్డి, నందకిషోర్‌లను ఉప్పల్ సిటీ న్యూరో హాస్పిటల్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతున్న సౌమ్యారెడ్డి మరణించింది.ఈ ఘటనపై అబ్దుల్లాపూర్‌మెట్టు పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# శ్రీశైలం మరణం బిఆర్ఎస్‌కి తీరని లోటు

మునుగోడు, విశాలభారతి:

మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి శ్రీశైలం యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో. బి ఆర్ఎస్ మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, మాజీ ఎంపిటీసీ పోలగోని సైదులు , బి ఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్ యాదవ్ , బోయపర్తి సురేందర్, తదితరులు, పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి

### ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ డిమాండ్

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:




గ్రూప్-1 పరీక్షల్లో విస్తృతమైన అక్రమాలు జరిగాయని, నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (%ూ×ఖీణూ%) రాష్ట్ర కార్యదర్శి జబ్బార్ తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "హైకోర్టు తీర్పు మేరకు పరీక్షను రద్దు చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలి. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు.ఇంగ్లీష్ మాధ్యమంలో 12,381 మంది పరీక్ష రాయగా 58 మంది మాత్రమే ఎంపిక అవ్వగా, తెలుగు మాధ్యమంలో 8,694 మంది రాసి కేవలం 56 మంది మాత్రమే ఎంపిక కావడం తెలుగు విద్యార్థులపై జరిగిన స్పష్టమైన అన్యాయమని ఆయన పేర్కొన్నారు. అలాగే, 28 సెంటర్లలో పరీక్షలు నిర్వహించినప్పటికీ హైదరాబాద్ కోటి ఉమెన్స్ కాలేజీలో ప్రత్యేకంగా ఎక్కువమంది ఎంపిక కావడం సరికాదని విమర్శించారు. రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసిన అభ్యర్థుల మార్కులు తగ్గించడం పబ్లిక్ సర్వీస్ కమిషన్ దుర్మార్గమైన చర్య అని జబ్బార్ మండిపడ్డారు. "ఇప్పటికైనా ప్రభుత్వం రీకౌంటింగ్ నిర్వహించి నిరుద్యోగులకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.



# విద్యుత్ కాంట్రాక్టర్ల ఆదుకోవాలి

తొర్రూరు, విశాలభారతి:

విద్యుత్ కాంట్రాక్టర్లకు రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తొర్రూరులోని విద్యుత్ కాంట్రాక్టర్లు సోమవారం సమ్మెకు దిగారు. ఈ మేరకు విద్యుత్ కాంట్రాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బందు సైదులు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయేందర్ రెడ్డికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఏడు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల రేట్లను పెంచలేదని విమర్శించారు. పెరిగిన ధరల దృష్ట్యా రేట్లను పెంచాలని, కాంట్రాక్టర్లు చేసిన పనుల బిల్లులను ప్రతి నెలా లేదా పనులు పూర్తయ్యాక వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ల అధ్యక్షుడు బొమ్మిడి సోమిరెడ్డి, కిషోర్, పనస ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు సిద్ధమైన హయత్‌నగర్



### కార్పొరేటర్ ఆధ్వర్యంలో శుభ్రపరిచే కార్యక్రమం

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.కుమ్మరి కుంటలో ఉన్న గుర్రప్ప డెక్కను సంబంధిత అధికారుల సమన్వయంతో ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టర్ (FTC) యంత్రాంగం సహాయంతో శుభ్రపరచించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ %-% "బతుకమ్మ పండుగను మహిళలు ఆహ్లాదంగా జరుపుకునేందుకు విద్యుత్ దీపాల ఏర్పాటు, కుమ్మరి కుంట పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బందిచే శుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి, ఎంటమాలజీ ఏ ఇ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బీజేపీ మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



## సమస్యలపై కార్పొరేటర్‌కి వినతి పత్రం

### అందజేసిన పి అంట్ టి కాలనీవాసులు

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

హయత్‌నగర్ డివిజన్‌లోని పి అండ్ టి కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం రోజు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పార్క్ అభివృద్ధి, కాలనీలో విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వారి విజ్ఞప్తికి స్పందించిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి త్వరితగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. "రెండు రోజుల్లోనే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తాను. అలాగే సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా పార్క్ అభివృద్ధి పనులు కూడా ప్రారంభిస్తాను" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పూర్ణయ్య, సంక్షేమ సంఘం సభ్యులు చంద్రశేఖర్, అభిలాష్ యాదవ్, జగదీష్ గౌడ్, సుధాకర్, బిక్షం రెడ్డి, రాంబాబు, అమిత్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ పార్టీ ఆవిర్భావ వేడుకను విజవంతం చేయాలి

### గట్టు మొగులయ్య పొలిటికల్ బిసీ సంగం మండలం అధ్యక్షులు

చౌటుప్పల్, విశాలభారతి




బిసి రాజ్యాధికారం కోసం పట్టభద్రులు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17 న బుధవారం రోజున హోటల్ తాజ్ కృష్ణ,బంజారా హిల్స్ లో జరిగే బీసీ నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ వేడుకలకు చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల ప్రజలను,బిసి రాజకీయ పార్టీలోకి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ సోదర, సోదరీమణులందరినీ హాజరై విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సమాజమా ఒకసారి ఆలోచించండి అవకాశాన్ని అర్థం చేసుకోండి ఈరోజు మన బతుకులు మనమే మార్చుకోవాలి,బీసీ సంఘాలన్నీ ఏకం కావాలి బీసీ సామ్రాజ్యం వ్యాపించాలి బీసీ రాష్ట్రంగా మార్చుకోవాలి 90 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ రోజు ఎవరి చేతుల్లో ఉంది,మన బతుకులు మనమే మార్చుకోవాలి.మన బడ్జెట్ను మనమే పంచుకోవాలి. మన ఉద్యోగాలు మనమే వేసుకోవాలి.ఎవరో వేసుకోవడం ఎక్కడిది మన చదువు మనమే మన పిల్లలకు మంచి చదువులు అందించాలి ఎవరో మనకు చెబితే ఎట్లా, బీసీ సమాజమా ఆలోచించండి ఓటు అనేది ఆయుధంతోని అగ్రకుల నాయకుల అహంకారపూరితమైనటువంటి అధికార రాజ్యాన్ని కూల్చాలంటే ఒక్క తీన్మార్ మల్లన్న తోనే సాధ్యం. కాబట్టి ఆలోచించండి మల్లన్నతో అడుగులో అడుగేయండి మనమంతా ఏకమవుదామని అన్నారు.



## సిద్ధి వినాయక కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

హయత్‌నగర్ డివిజన్‌లోని సిద్ధి వినాయక కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. అధికారుల పర్యవేక్షణలో పనులు నాణ్యతతో కొనసాగాలి. అలాగే వీలైనంత త్వరగా సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ హేము నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నాగేశ్వరరావు, రాజశేఖర్, రాంబాబు, వీరేష్, చారి, అమిత్, యాదిరెడ్డి, రమణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మూసి నదిపై అక్రమ కట్టడాలు



రాజేంద్రనగర్, విశాలభారతి:

సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్ర నగర్ నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ప్రకాష్ గౌడ్ అసలు బీఆర్ఎస్‌లో ఉన్నారా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలపాలి. మెట్రో రైల్వే ఓఆర్ఆర్ టీవో శాంతి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఎందుకు ఆపేశారు. ఎయిర్ పోర్ట్ మెట్రో ఫోర్త్ సిటీకి తరలించటం ఇక్కడి ప్రజలకు మోసం చేస్తున్నారూ.. మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో చేసిన అన్ని అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి ఆపేస్తున్నారు. మూసి నదిపై అక్రమ కట్టడాలు సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా అధికారులకు కపించటం లేదా? జంట జలాశయాలలోకి గోదావరి నీళ్ళు తీసుకురావటానికి అవసరానికి మించి ప్రజా ధనం వృర్థం చేస్తున్నారు. .నదిపై అక్రమ కట్టడాలలో ప్రకాష్ గౌడ్, రేవంత్ రెడ్డి వాటా ఎంతా అని అన్నారు. కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పాటు స్థానిక నాయకులు నిజాముద్దీన్. వర్ధ చారి. మల్లేష్ చిరంజీవి ఉదయ్ గణేష్ ముదిరాజ్ విష్ణు మహేష్ ఆనందన్న లక్ష్మన్న మహేష్ నరసింహ ప్రియదర్శిని జయమ్మ గణేష్ ముదిరాజ్ గణేష్ రెడ్డి కూడా పాల్గొన్నారు.




## బతుకమ్మకు ఏర్పాట్లు కల్పించాలని వినతి

### జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

ఎల్బీనగర్, విశాలభారతి:

ఎల్బీనగర్ జోన్, కొత్తపేట జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి డివిజన్లో బతుకమ్మ పండుగ ఏర్పాట్ల కోసం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఏటా తెలంగాణ సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఆడపడుచులు కోసం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని స్థానికంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్ కార్యాలయానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
16.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# వికలాంగుల పెన్షన్లు వెంటనే పెంచాలి

**మునుగోడు, విశాలభారతి:**

మేడి శంకర్ మాదిగ మహాజననేత,వృద్ధుల,వితంతువుల ఒంటరి మహిళల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేయూత పెన్షన్దారుల 2000 పెన్షన్ను 4000 పెంచాలని వికలాంగుల 4000 పెన్షన్ 6000 కు పెంచాలని నరాలు చచ్చి బడిన కదలలేని వికలాంగులకు నెలకు 15000 పెన్షన్ ఇవ్వాలని ఇప్పటివరకు అర్హుల పెన్షన్ రానటువంటి వాళ్లకు వెంటనే పెన్షన్స్ సాంక్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు అనగా 15వ తేదీన జరిగే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిలి కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గ కేంద్రం నుండి చేయూత పెన్షన్దారులు, వికలాంగులు,చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి ని విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకులు దుబ్బ భాస్కర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పందుల వెంకన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, మాదిగ, ఎస్సీ కొత్త కాలనీ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయితీ బిల్లింగ్ నిర్మాణ స్థల పరిశీలన



**వాజేడు, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో వాజేడు మండల పరిధిలోని పేరూరు పంచాయతీ నూతన బిల్లింగ్ నిర్మాణ స్థలాన్ని ఎంపీడీవో శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు. త్వరలోనే నిర్మాణ పనులు చేపట్లనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా టేకులగూడెం వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ములుగు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగాసి రమేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విలీన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

## ఆత్మ కమిటీ ఛైర్మన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి.




**మరిపెడ, విశాలభారతి:**

తెలంగాణ సాయుధ పోరాట వత్తిడితో హైదరాబాద్ రాష్ట్రం భారత్ లో కలసిన సెప్టెంబర్ 17 న ప్రభుత్వమే విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలో లంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా అమరవీరుల చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశపాలన పై, రజాకార్ల అకృత్యాలపై, దొరల దేశ్ముక్ ల దౌర్జన్యాల పై కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగిన వీరోచిత పోరాటంలో 3500 మంది కార్యకర్తల భలిదానలతో ,10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, వేలాది గ్రామాలను భూస్వాముల కబంధహస్తాల నుండి విముక్తం చేసి, నిజాం పాలన అంతానికి చరమ గీతం పాడి, హైదరాబాద్ స్టేట్లో భారత్ లో విలీనం అయ్యేవిధంగా పోరాడిన ఘన చరిత్ర కేవలం కమ్యూనిస్టులది మాత్రమే నని, నాటి పోరాటంతో ఏలాంటి సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరించి హిందూ ముస్లిం పోరాటంగ చిత్రీకరించే ప్రయత్నాలను తెలంగాణ ప్రతి బిడ్డ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విలీన దినోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, పోరాట వీరులైన రావి నారాయణరెడ్డి ముగ్దుం మొయినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి,దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ ల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, అక్కినపల్లి రాములు, నాగిని వెంకన్న, పాక నరేష్, నాయిని సోమయ్య, గులోతు మంగీలాల్ రాసాల వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పేరూరు -హన్మకొండ బస్ సర్వీస్ ప్రారంభం

**వాజేడు, విశాలభారతి:**

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ప్రత్యేక చొరవతో వరంగల్ డిపో 1 ఆర్ఎం డి విజయభానుఆదేశాల మేరకు నుండి పేరూరు టు హన్మకొండ బస్ సర్వీసు ఏర్పాటు చేశారు ఈ బస్ సర్వీస్ ను సోమవారం ఉదయం 9 గంటలకు పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ వరంగల్ డిపో 1 మేనేజర్ అర్పిత చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరూరు టు ఏటూరు నాగారం ఎటురు నాగారం టు పేరూరు, పేరూరు టు హనుమకొండ బస్సు సౌకర్యం కలదని రాత్రి వేళ పేరూరులో బస చేసి ఉదయం ఐదు గంటలకు ప్రారంభమై ఏటూరునాగారం వెళుతుంది అక్కడినుండి మరల 8 గంటలకు పేరూరు చేరుకొని పేరూరు టు వయా జగన్నాధపురం, వాజేడు మీదుగా హనుమకొండ వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలుగు లెక్చరర్ అమ్మిన శ్రీనివాసరాజు, కాంగ్రెస్ నాయకులు నల్లగాసి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు, గ్రామ పెద్దలు గుడివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు.

## మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ జి. చిరంజీవి

## నాటు సారాయి తయారు చేస్తే కఠిన చర్యలు

## నాటు సారాయి నిర్మూలన లక్ష్యం



**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ మండల పరిధిలో నాటుసారా వ్యాపారాన్ని అరికట్టే క్రమంలో ఈరోజు ఎక్సైజ్ శాఖ భారీ దాడులు చేపట్టింది. అనంతారం గ్రామం, బోడగుట్ట తండా, ఏటిగడ్డ తండాలలో అక్రమంగా నాటుసారా తయారీ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం ఆధారంగా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, వరంగల్ ప్రత్యేక దళం, జిల్లా టాస్క్ ఫోర్స్, రాష్ట్ర స్థాయి ప్రత్యేక దళం సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ దాడుల్లో 22 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని, 800 లీటర్ల బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ప్రత్యేక దాడుల్లో సిఐలతో పాటు చి. నాగేశ్వరరావు, జి. నాగయ్య, చి. నీరజ, రాష్ట్ర ప్రత్యేక దళం ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, ఉప ఇన్స్పెక్టర్లు జి. చంద్రశేఖర్, ఐ. అశోక్, ఆర్. కిరీటి, హెడ్ కానిస్టేబుళ్లు మధు, శివదాస్, కానిస్టేబుళ్లు రాజు, వెంకటరమణ, శ్రీను, ఇబ్రహీం పాల్గొన్నారు.




## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన మధుసూదన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హైదరాబాద్లోని మంత్రుల నివాస సముదాయంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సోమవారం రోజు ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కనుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం కూడా పాల్గొన్నారు.



# రూ.882.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

సోమవారం రోజు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 1, 7, 8, 10, 14, 18 మరియు 20 డివిజన్లలో వివిధ కాలనీలలో రూ. 882.80 లక్షలతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు నూతన సిసి రోడ్లు అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు టి ప్రకాశ్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో నిధులను కేటాయిస్తుందని ఇంకా మున్ముందు రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులను తీసుకొచ్చి సమగ్రమైన అభివృద్ధి ని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ బి. శరత్ చంద్ర, మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ మెంబెర్స్, వివిధ పార్టీల నాయకులు, మునిసిపల్ అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సాంబపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## డీజీపీని కలిసిన టియుడబ్ల్యూజే నేతలు



**హైదారాబాద్, విశారభారతి:**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న జర్నలిస్టులపై కక్ష పూరితంగా కేసులు పెట్టడం దుర్మార్గం అని టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ఏ మీడియా స్వేచ్ఛ హక్కును హరించే దిశగా ఇటు ప్రభుత్వం అటు పోలీసులు ఇలాంటి అక్రమ కేసులు బనాయించి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో యూరియా కోసం పడుతున్న ఇబ్బందులను రిపోర్టు చేస్తున్న ఖమ్మం జిల్లా టి.న్యూస్ బ్యూరో చీఫ్ సాంబశివ రావు పై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ లు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టు సాంబశివ రావు పై అక్రమ కేసుకు నిరసనగా సోమవారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర డీజీపీ జితేందర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.న్యూస్ ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ ఈ సాంబశివరావు పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ నమోదు చేశారని డీజీపీకి తెలిపారు. తాను కేసు వివరాలు తెలుసుకొని, సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని డీజీపీ తనను కలిసిన జర్నలిస్టు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ట్యాంక్ బండ్ వద్ద నిరసన తెలిపి, డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి పి. యోగానంద్, యార నవీన్ కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాకేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాబురావు, రాష్ట్ర నాయకులు సూరజ్ భరద్వాజ్, శివారెడ్డి, శ్రీధర్ ప్రసాద్, భాస్కర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్,అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పై మండిపడ్డ మాజి మంత్రి సత్యవతి రాథోడ్

## రైతుల గుండె చప్పుడు వినని డోర్నకల్ ఎమ్మెల్యే

## యూరియా కోసం నా కుటుంబం కూడా లైన్లో నిలబడి ఉంది

## అసత్య ఆరోపణలు చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాలి

**కురవి, విశాలభారతి:**

డోర్నకల్ నియోజకవర్గంలో యూరియా బస్తాల కొరత విషయంలో ఆగ్రహజ్వాలలు రగులుతున్నాయి. పంటల సాగు కీలక దశలో ఉండగా, రైతులు గంటల తరబడి లైన్లలో నిలబడినా సరఫరా అందక కృంగిపోతున్నారు. ఈ పరిస్థితులపై మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మండిపడుతూ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "రైతుల సమస్యలు చెప్పగానే వీడియోలు విడుదల చేసి డ్రామా చేసే స్థాయిలో మీ ప్రజాపాలన ఉందా? రైతులకు కావలసిన యూరియాను సమయానికి ఇవ్వలేని నాయకులు లక్షల తులం బంగారం ఇస్తామని చెప్పడం ఎలాంటి హాస్యాస్పదమో మీరు గ్రహించరా?" అంటూ ఆమె ప్రశ్నించారు. సత్యవతి రాథోడ్ పెద్దతాండలో తనకూ, తన కుటుంబ సభ్యులకూ కలిపి 22 ఎకరాల భూమి ఉందని, అదే భూమికి యూరియా అవసరం కావడంతో కుటుంబం మొత్తమూ రైతుల్లా లైన్లలో నిలబడిందని వెల్లడించారు. "ఉదయం నుండి నిలబడి సాయంత్రం వరకు వేచి చూసాకా పట్టుమని 10 బస్తాల యూరియా మాత్రమే ఇచ్చారు. ఇది రైతులకు ఎలాంటి ఆవేదన కలిగిస్తుందో మీరు ఊహించగలరా?" అని ఆమె ఆగ్రహించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా, విమర్శలపై రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని, వ్యక్తిగత లాభం కోసం ఎన్నడూ కదలలేదని ఆమె గుర్తుచేశారు.



# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు

## అనిల్కుమార్రెడ్డి

**వలిగొండ, విశాలభారతి:**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే%-%ఐజేయూ కమిటీ జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే అత్యధికంగా ఈ వృత్తిలో ఉన్నారని గుర్తుచేశారు. అక్రిడిటేషన్తో సంబంధం లేకుండా, దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త భట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, యూనియన్ నాయకులు కందుకూరి సోమయ్య, పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, ఆరె కుమార్, ఎండీ జమాలోద్దీన్, బొడిగి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలి



**తొర్రూరు, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తొర్రూరు పట్టణంతోపాటు,మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.1 కోటి 71 లక్షల 22 వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మెండే నాగేష్ ఆధ్వర్యంలో నాయకుల సమావేశం

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

సేవా పక్షంలో భాగంగా కోకాపేట కమ్యూనిటీ హాల్ లో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించు కొని బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేసి సుమారు 75 యూనిట్ల బ్లడ్ డొనేషన్ చేయాలి. 17 సెప్టెంబర్ తెలంగాణ విమోచనదినని పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగరావేసే కార్యక్రమం నిర్వహించాలి. అక్టోబర్ 2 గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినం వరకు సేవకార్యక్రమాలు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా రాష్ట్ర నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, మెండే నాగేష్, %ఎష్ట్ర% బిక్షపతి, జి. శివరాజ్, కె ప్రభాకర్, డి నాగేష్, బ్రాహ్మాచారి అరవింద్, కె సురేష్, జైదీప్, మంగా, రాజు, కిరణ్ కుమార్, మాస్కురి వెంకటేష్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్

**వలిగొండ, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ముఖ్యమంత్రితో చర్చ జరిపారు. ముఖ్యంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య కేంద్రాల బలోపేతం, వ్యవసాయానికి అవసరమైన నీటిపారుదల సౌకర్యాలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలను ముఖ్యమంత్రికి తెలియజేస్తూ, మరింత నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ముఖ్యమైన పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



# గోవిందపురం దుబ్బాతండా విషాదం

## నివాళులర్పించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గోవిందపురం గ్రామ దుబ్బాతండాకు చెందిన ధారవత్ వీరన్న, బాణోత్ లాల్య యూరియా కోసం బొడ్డుగొండ వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామం దుఃఖసంద్రంలో మునిగిపోయింది. సమాచారం తెలుసుకున్న భారాస జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత వెంటనే అక్కడకు చేరుకుని పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు. యూరియా కోసం కోసం ప్రయాణమై చివరికి ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలనీ, తాను ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కన్నీటి నివాళులు అర్పించారు.

# నిచ్చెయ్ ఎన్రోల్మెంట్ ఎవరు చేయాలి

## ఆశాలపై వేధింపులు ఆపాలి

## సీఐటియు మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్

**కాప్రా, విశాలభారతి:**



నిచ్చెయ్ ఎన్రోల్మెంట్ పనులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఏఎన్ఎంలు చేస్తుంటే, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మాత్రం ఆశాలపై వేయడం అన్యాయం అని జిల్లా సీఐటియు కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ విమర్శించారు. ఆదివారం సీఐటియు మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ. ఆశా వర్కర్ల పై అధికారులు పెడుతున్న ఒత్తిడిని సీఐటియు ఖండిస్తుందని, ఇప్పటికే అడల్ట్ బీసీజీ సర్వే పూర్తి చేసి సంవత్సరం గడిచినా, వాగ్దానం చేసిన పారితోషికం ఆశాల ఖాతాల్లో జమ కాలేదని ఆయన గుర్తు చేశారు. అయిన ప్పటికీ ఇప్పుడు బీసీజీ టీకాల ఆన్లైన్ నమోదు చేయాలని అధికారుల వేధిం పులు మొదలుపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. యువిన్, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఐహెచ్‌ఐపీ, ఈ–సంజీవని ఓపీ వంటి అన్ని ఆన్లైన్ పనులు ఇతర జిల్లాలలో ఏఎన్ఎంలు చేస్తుంటే, ఇక్కడ మాత్రం ఆశాలపై మోపడం అన్యాయమని పేర్కొ న్నారు. చేయకపోతే తీసేస్తాం అంటూ అధి కారులు బెదిరించడం దారుణమని అన్నారు. ఆశాలను చదువుకోని వారినీ తీసుకున్నప్పుడు వారి పరిస్థితి ఏంటో ప్రభుత్వం ఆలోచించాలన్నారు.



## మొక్కలు నాటిన కార్పొరేటర్

**కాప్రా, విశాలభారతి:**

బీకె నగర్ కాలనీలో సంక్షేమ సంఘ నాయకులతో కలిసి మొక్కలు నాటిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే,బీఆర్ఎస్ నాయకులు చారి, బాలయ్య గౌడ్ మరియు కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ సొంతం

## తెలంగాణ కేకేసి చైర్మన్ కౌశల్ సమీర్

## టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ సంవత్సరం పూర్తి చేసుకున్నారు

## పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర

**శేరిలింగంపల్లి-విశాల భారతి:**





క్రమశిక్షణ అంకితభావం బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ సొంతమని అఖిల భారత అసంఘటిత కార్మికుల,ఉద్యోగుల తెలంగాణ(కేకేసి) చైర్మన్ కౌశల్ సమీర్ అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 15 న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్నారని,ఆయన నాయకత్వం, క్రమశిక్షణ, అంకితభావం, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత,ఇవన్నీ కలిపి ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయన్నారు. సంవత్సర కాలంలో పార్టీని బలోపేతం చేయడంలో, ప్రజలతో నేరుగా కలవడంలో ఆయన చూపిన కృషి విశేషంగా నిలిచిందన్నారు.

**బాల్యం...**

1966 మే 24న నిజామాబాద్ జిల్లా, భీంఘల్ మండలంలోని రహ్మత్‌నగర్ గ్రామంలో బొమ్మ గంగాధర్ గౌడ్,మణెమ్మ దంపతులకు జన్మించారు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన చిన్ననాటి నుండే ప్రజల సమస్యల పట్ల సానుభూతి, సేవాభావం పెంచుకున్నారు. ఈ విలువలే ఆయన రాజకీయ జీవితానికి పునాది అయ్యాయి.

**విద్యార్థి దశలో రాజకీయ ప్రవేశం...**

1990వ దశకంలో విద్యార్థి రాజకీయాల ద్వారా రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన మహేశ్ కుమార్ గౌడ్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యుఐ) లో కీలక స్థానాలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన స్ఫూర్తిదాయక నాయకత్వం పార్టీకి బలాన్ని ఇచ్చింది.

**కాంగ్రెస్‌లో ఎదుగుదల...**

ఎన్ఎస్ యుఐ నుండి కాంగ్రెస్ పార్టీలో విస్తృత స్థాయిలో పనిచేస్తూ, ఆయన పీసీసీ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి పదవులను చేపట్టారు. ప్రతి స్థాయిలోనూ క్రమశిక్షణ, బాధ్యత, నిబద్ధతతో పని చేసి, సహచర నాయకుల విశ్వాసాన్ని సంపాదించారు. చివరికి, టీ పీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఆయనకు దక్కిన గొప్ప గుర్తింపు.

**టీపీసీసీ అధ్యక్షుడిగా...**

2024లో బాధ్యతలు చేపట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఒక కీలక సమయంలో పార్టీకి గ్రాస్రూట్ స్థాయిలో బలం చేకూర్చడం, వర్గాల మధ్య ఐక్యతను నెలకొల్పడం, వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవడం,సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం,పాదయాత్రలు, ప్రజాసమావేశాలు, వీరులను, స్వతంత్ర సమర్యోధులను, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించి అమరులైన పార్టీ శ్రేణులను స్మరించే కార్యక్రమాలు ద్వారా ప్రజలతో నేరుగా కలవడం, వంటి విషయాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వీటన్నిటి ద్వారా ఏఐసిసి పెద్దల ప్రశంసలను అందుకున్నారు.

**విజయ రహస్యం...**

మహేశ్ కుమార్ గౌడ్ "క్రమశిక్షణ, అంకితభావం, కట్టుబాటు" అనే విజయ మంత్రం ఆయన జీవితమంతా ఆచరణలో పెట్టిన విలువలు. ఇవే ఆయనకు ప్రతి దశలో విజయాన్ని తెచ్చిపెట్టాయి. పార్టీ కార్యకర్తలు, సహచరులు ఆయనను ఇలాంటి లక్షణాలకే ఎక్కువగా గుర్తిస్తారు.

**సీఎం రేవంత్ రెడ్డి తో జోడీ...**

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థిరత్వాన్ని తెచ్చారు. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఉత్సాహం, మరోవైపు గౌడ్ పార్టీ బలోపేతం చర్యలు,రెండూ కలిపి కాంగ్రెస్‌ను మరింత బలపరిచాయి. మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం దీనికి గొప్ప ఉదాహరణగా నిలిచింది.

**సేవాభావం...**

మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయమంటే పదవులు కాదు, ప్రజల పట్ల సేవ,సమస్యలు వినడం, పరిష్కారం చూపించడం, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడం, పల్లెల్లో ప్రజలతో మమేకం కావడం ఆయన రాజకీయ జీవన శైలి. ఈ కారణంగానే ఆయనను పార్టీ కార్యకర్తలు ఎంతో అభిమానంతో చూస్తారు.

**భవిష్యత్ దిశ...**

ఒక సంవత్సరం పూర్తి చేసిన ఈ దశలో, తెలంగాణ కాంగ్రెస్‌ను మరింత బలపరిచే బాధ్యత ఆయన భుజాలపై ఉంది. గ్రామాల నుండి పట్టణాల వరకు పార్టీని వ్యాప్తి చేయడంలో ఆయన కృషి ప్రధాన పాత్ర పోషించనుంది. రహ్మత్‌నగర్ గ్రామం నుండి గాంధీభవన్ వరకు సాగిన ఆయన ప్రయాణం, విద్యార్థి నాయకునిగా మొదలైన పయనం,టీ పీసీసీ అధ్యక్షుడి పదవి వరకు చేరుకోవడం, అన్నీ అనుసరణీయమైన క్రమశిక్షణ, అంకితభావం, సేవా మనసు వల్లే సాధ్యమయ్యాయి. తెలంగాణ కాంగ్రెస్ భవిష్యత్తు బలంగా నిలిచేలా, ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ఆయన నాయకత్వం కొనసాగుతుందనే విశ్వాసం పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలలో ఉంది.

**సమన్వయం...**

బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని బలోపేతం చేసే ప్రక్రియలో ఏఐసీసీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్‌తో సమన్వయం కొనసాగిస్తూ, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నుండి గ్రామాలు, మండలాల వరకు కాంగ్రెస్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ఆయన చూపిన కృషి, పార్టీ నిర్మాణానికి శక్తినిచ్చింది. ఆయన సమన్వయం, ప్రణాళికా పటిమకు ఉదాహరణగా నిలిచిన కార్యక్రమాలు "జై బాపు %-% జై భీమ్ %-% జై సంవిధాన్", "సంవిధాన్ బచావో ర్యాలీ", అలాగే "జనహిత పాదయాత్ర". ఈ మూడు కార్యక్రమాలు ఆయన విజయవంతమైన నిర్వహణా నైపుణ్యానికి మాత్రమే కాకుండా, పార్టీ కార్యకర్తల్లో ఐక్యత, ఉత్సాహం కలిగించే చారిత్రాత్మక క్షణాలుగా నిలిచాయి. ముఖ్యంగా జనహిత పాదయాత్రలో ప్రతి అడుగు ప్రజల సమస్యలను నేరుగా వినడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబాటును ప్రజల ముందుంచింది.

**లక్ష్యం...**

తెలంగాణలో ఓబీసీ ల కోసం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కృషి ప్రశంసనీయం. వెనుకబడిన వర్గాల హక్కులు, అవకాశాలు, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పోరాడుతూ వచ్చారు. ఈ రిజర్వేషన్ అమలు కోసం కావాల్సిన అన్ని చర్యలను అత్యంత కృతనిశ్చయంతో చేపట్టారు. ఆయన విశ్వాసం ఏమంటే ప్రజల మద్దతు, అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ఈ సంకల్పం నెరవేరడం ఖాయం. ఆయన నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధన మరింత బలపడుతుందనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. తెలంగాణలోనే కాదు, దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, దేశ రాజకీయాల్లో మళ్లీ కాంగ్రెస్ ఆధిపత్యం ఏర్పడి, శ్రీ రాహుల్ గాంధీ గారు భారత ప్రధానమంత్రిగా అవతరించాలని బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ లక్ష్యం. ఆయన అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం అధికార పోరాటం కాదు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రపంచానికి ఆదర్శ దేశంగా నిలపడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ మహత్తర లక్ష్యాన్ని సాధించగల దూరదృష్టి, సామర్థ్యం, శక్తి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది అని ఆయన నమ్మకం. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే భారత్ నిజమైన ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుంది. అందుకే తెలంగాణ నుండి కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ బలపడాలని, ఆ దిశగా తాను ప్రతి క్షణం శ్రమిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేస్తున్నారు.

# పాశ్చాత్య ప్రభావ సమ్మిళితమే తెలుగు సాహిత్య విమర్శ

## ఆచార్య దారుల వెంకటేశ్వర్లు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**






తెలుగు సాహిత్యం, విమర్శలపై పాశ్చాత్య ప్రభావం ఉన్నప్పటికీ సమాంతరంగా భారతీయ ఆలంకారిక సంప్రదాయం కూడా మిళితమై ఉందని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతీవారం విశిష్ట విమర్శ, విమర్శ గ్రంథాలపై అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాల వేదికగా జరుగుతున్న ప్రసంగ ధారావాహికలో భాగంగా ఆదివారం ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన ఆచార్య హెచ్.ఎస్. బ్రహ్మానందం తెలుగు సాహిత్య విమర్శ,పాశ్చాత్య ప్రభావం అనే గ్రంథంపై ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రసంగించారు. సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన బ్రహ్మానంద పుస్తకం తెలుగులో సాహిత్య విమర్శ ఆరంభ, వికాసాల్లో ఆంగ్ల సాహిత్య ప్రభావంతో పాటు భారతీయభాషల్లో సంస్కృతం, అలంకార శాస్త్రాల ప్రభావం కూడా ఉందని వస్తునిష్ఠతో విశ్లేషించిన ఉత్తమ గ్రంథం అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహ రణంగా వివరించారు. పరిశోధన, చరిత్రలను కూడా బ్రహ్మానంద సాహిత్య విమర్శలో అంత ర్భాగంగానే పరిగణించారనీ ఆయన చెప్పారు. సిపి బ్రౌన్ చేసిన కృషి తెలుగు పరిశోధనకు ఎంతో విలువైందనీ, రాబర్ట్ కాల్డ్వెల్ తెలుగు సంస్కృత జన్యం కాదనీ ప్రతిపాదించిన ద్రావిడ భాషాజన్య సిద్ధాంతం వంటివి నేటికీ చర్చనీయాంశాలుగానే ఉన్న విషయాన్ని బ్రహ్మానంద తన గ్రంథంలో పేర్కొ న్నారని ఆచార్య దార్ల వివరించారు. భాధ్యక్షులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్య విమర్శలో ఈ గ్రంథం విశిష్టమైనదనీ, ఇప్పటి వరకు ఆచార్య హెచ్.ఎస్.బ్రహ్మానంద, ఆయన రచనలపై అరసం ఆధ్వర్యంలో మొదటిసారి సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరసం కార్యదర్శి ఆనంద్, తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఆచార్యులు డా.భక్తవత్సల రెడ్డి, ఆచార్య అయినవోలు ఉషాదేవి, రచయిత డా.వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి, హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు, డా.పి.విజయ్ కుమార్, డా.జరుపుల రమేష్, టి.రమణయ్య, గోవింద్, అధిక సంఖ్యలో సాహితీవేత్తలు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులు పర్యవేక్షణ

### జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీ నగర్, విశాలభారతి:**

మన్సూరాబాద్ డివిజన్ హాయత్నగర్ ఆర్టీసీ కాలనీలో భూమి లోపల కుంగిన డ్రైనేజీ మ్యాన్ హెూల్ వలన లెక్చరర్స్ కాలనీ,ఆర్టీసీ ఎక్స్టెన్షన్ నుండి వచ్చే డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడ మాన్యువల్స్ పొంగుతుండడంతో దగ్గరుండి జలమండలి యంత్రాంగంతో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరమ్మత్తుల పనులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత రెండు,మూడు రోజుల క్రితం నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ మాన్ హెూల్స్ లో వివిధ వ్యర్థ పదార్థాలు ఉండడంతో ఒక్కసారిగా ఆర్టీసీ కాలనీ సాయిబాబా దేవాలయం, వినాయక్ నగర్ కాలనీ రోడ్లన్నీ డ్రైనేజీ నీళ్లతో చెరువుల తలపించచడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్న సమస్యను తాత్కాలిక పరిష్కారం చేయడం జరిగింది. దాదాపు ఐదు కాలనీలలో పొంగుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కావడంతో పాటు శాశ్వత పరిష్కారంగా కొన్ని లైన్లు డైవర్షన్ చేయడం వలన మళ్ళీ సమస్య ఏర్పడకుండా ఉండే విధంగా పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి మేనేజర్ రాజు,రాజేందర్ బాబు మరయు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కళ్ళెం శంకర్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్, రుక్మారెడ్డి,రమణ,గుర్రం బలరెడ్డి, యాదగిరి గౌడ్,పి.ప్రవీణ్ గౌడ్ మరయు కాలనీ వాసులు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్య

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



అబ్దుల్లాపూర్మెట్ మండలం కావడిపల్లి గ్రామానికి చెందిన సుకమోల్ జేనా (20) ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుందని ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. పోలీసులతో వివరాళ ప్రకారం ఒడిశా రాష్ట్రం బలేశ్వర్ జిల్లా భీంపూర్‌కు చెందిన ఈయన కుటుంబం కొంతకాలంగా కావడిపల్లి గ్రామంలోని జీఎస్పీ ఇండస్ట్రీస్‌లో పని చేస్తూ అక్కడే నివసిస్తోంది. ఆదివారం రోజు ఉదయం సుమారు 7.45 గంటలకు బయటకు వెళ్తానని చెప్పి వెళ్లిపోయాడు. అనంతరం ఉదయం 9.30 గంటల సమయంలో సహోద్యోగి ద్వారా అతడు చెట్టు కొమ్మకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపినట్లు,తక్షణమే తండ్రి సుబ్రత్ జేనా సంఘటనా స్థలానికి చేరుకుని తన కుమారుడు మృతి చెందినట్లు గమనించాడు. ఆర్థిక సమస్యల కారణంగానే ఆత్మహత్య జరిగిందని, ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.

## ఘనంగా జర్నలిస్ట్ సోమయ్య జన్మదిన వేడుకలు

**మేడిపల్లి, విశాలభారతి:**



మేడిపల్లి మండలం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోడిశాల సోమయ్య జన్మదిన వేడుకలు క్లబ్బు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలో క్లబ్ సభ్యులు రాజపేట నవీన్ చారి, జీఎం కిషోర్, సిహెచ్ రఘు, బి మల్లేష్, కూరెళ్ళ అరుణ్, రాంబ్రహ్మం పాల్గొన్నారు.

# ఒక్కటైన రెండు పార్టీలు



### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ న్యూడెమోక్రటిక్ రివల్యూషన్ విలీనం

### ప్రతిఘటనా పోరాటాలను కొనసాగిద్దాం

### రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న పిలుపు

**బయ్యారం, విశాలభారతి:**

రెండు విప్లవ సంస్థల విలీనం సందర్భంగా బయ్యారంలో జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రెవల్యూషనరీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కే.అనంత రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశంలో అనేక అసమానతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆకలి, పేదరికం, నిరుద్యోగం తాండవిస్తుంది. దేశంలో 140 కోట్లకు పైగా ప్రజలు జీవిస్తున్నారు. భారత దేశం ఒక విభిన్నమైనటువంటి దేశం. దేశంలో అనేక మతాలు, కులాలు, సాంప్రదాయాలు, భాషలు, సంస్కృతులు కలిగి ఉన్నాయి. భారతదేశంలో నూటికి 70% పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశ పాలకులు ప్రజలపై కొనసాగిస్తున్న నిరంకుశ పాలన, దమనకాండకి వ్యతిరేకంగా అనేక ప్రజా పోరాటాలు ముందుకు వచ్చాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నగ్జల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, ప్రతిఘటన పోరాటాలు ఇలా అనేక ఉద్యమాలు వచ్చాయి. ప్రధానంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలల్లో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో విప్లవ కారుల నాయకత్వంలో అనేక ఉద్యమాలు అధిక వడ్డీలు, ఖండ మానిలకు, వ్యతిరేకంగా పాలేర్ల సమస్యలు, వెట్టి చాకిరిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు వచ్చాయి. ఏజెన్సీ ప్రాంతం ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలను, ఇతర పేదలను సమీకరించి 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర విప్లవకారులకు ఉన్నది. భూస్వాములకు, పెత్తందారులకు, వ్యతిరేకంగా వెట్టి చాకిరి నిర్మూలన అరికట్టి భూస్వాముల, ప్రభుత్వ భూములను, ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. ఈ పోరాట కాలంలో అనేకమంది. విప్లవకారులు అమరత్వం పొందారు. ప్రజలపై పాలకులు, పాలకవర్గ సాయుధ బలగాలు అనేక దాడులకు పాల్పడుతున్న క్రమంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడాల్సిన విప్లవకారులు కొందరు పార్లమెంటరీ పంథా వైపు ప్రయాణం చేయాలని రివిజనిస్టు, మితవాద ఆలోచనలతో ప్రతిఘటన పోరాటాలకు తిలోదకాలు ఇచ్చారు అని వారు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పోమ్మయ్య. కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా. ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాస్.ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్. ఏఐకేఎంఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాణాల వెంకట్ రెడ్డి. ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రాంసింగ్. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు గొగ్గేల పాపారావు. ఏఐకేఎంఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ రాంచంద్రు. ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కె భాస్కర్ రెడ్డి. జాటోత్ బిక్షపతి. హెచ్చు యాకయ్య. పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్. పి వై ఎల్ జిల్లా నాయకులు దారవత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నూతన బూత్ కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని తంగేడుపల్లి కి సంబంధించిన బూత్ కమిటీలు సీనియర్ నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా 49 %aస% 54 వ బూత్ అధ్యక్షులుగా కద్దాలా శ్రీను,సిలివేరు సురేష్,ప్రధాన కార్యదర్శులుగా వర్గాల శివ,అరిగే లింగస్వామి ని నియమించడం జరిగింది.ఈ ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ మాట్లాడుతూ బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బూతులలో గల సమస్యలను మున్సిపల్ శాఖ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. తదనంతరం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య మాట్లాడుతూ బూత్ కమిటీ అధ్యక్షులకు పార్టీ విధివిధానాలను దిశా నిర్దేశం చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలే చిరంజీవి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు,కదారి ఐలయ్య,తోకల సాయికుమార్,బత్తుల జనార్దన్ గౌడ్,చికూరి ప్రభాకర్,గుండెబోయిన వేణు,తూర్పునూరి లక్ష్మణ్ గౌడ్,నేదునూరి గణేష్,బత్తుల రాజశేఖర్,జట్ట ముత్యాలు కేతరాజు మహేష్,సిలివేరు శ్రీకాంత్,సిలివేరు బ్రహ్మం,పి .శేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఇ.దామోదర్ రెడ్డి,బి.గణేష్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

**తిరుమలగిరి, విశాలభారతి:**



ఆదివారం సిపిఐ తిరుమలగిరి మండలం సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అవరోత్సవాలు తొండలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లముల యాదగిరి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1948 సంవత్సరంకు ముందే తెలంగాణ నైజాం సంస్థానం పేరున ఒక ప్రత్యేకమైన రాజ్యాంగంగా ఆనాడు .నిజాం రాజు పరిపాలించేవారు.అది నిరంకుశంగా పరిపాలన కొనసాగింది.నిజాం ప్రభు కింద దొరలు, దేశముకులు భూస్వాములు,దేశ్ పాండేలు, లక్షల ఎకరాలు వారి కింద ఉంచుకొని గ్రామాల లో వెట్టి చాకిరి, బానిసత్వం చేయించుకునేవారు. ఎవరైనా వెట్టి చేయకపోతే వారిని గుండాలతో కొట్టించేవారు. మహిళ పైన అత్యాచారం చేసేవారు. ఈ ఇబ్బందులకు కారకైన వారిని గ్రామాల్లో ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీ,ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని భూమియే ప్రధానంగా భూమికోసం,బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని ప్రజలంతా గ్రామాల్లో దొరలపై తిరుగుబాటు చేసి ఆయుధాలతో పోరాటాలు చేసినారు. అట్టి పోరాటంలో కౌసల్య దేవికి వ్యతిరేకంగా ధర్మ బిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి,దాయం రాజిరెడ్డి, గుంతకండ్ల పిచ్చిరెడ్డి,మూల అనంతరెడ్డి,పోరెళ్ల దాసు, మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహ తదితరులు అందరూ పోరాటం చేసి ఇక్కడ దొరల నుండి ప్రజలకు విముక్తి చేశారు. వారి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలను గ్రామా రాజ్యాలుగా విముక్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గం కార్యదర్శి మనోజ్ కుమార్, సత్తయ్య,బొండ్ల వెంకన్న, కనుక అశోక్, శ్రీరాములు,ఎండి మునిసా, రామస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా మెథడిస్ట్ చర్చి వార్షికోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

కిస్మత్‌పూర్లోని 22వ చర్చి వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్, దీపక్ జాన్ కొక్కాన్ ఛైర్మన్ తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసి మహిమ చేకూర్చారు. మెథడిస్ట్ చర్చి కిస్మత్‌పూర్ 3 గంటల్లో 555 సార్లు కీర్తన 23వ అధ్యాయం పఠనం చేసి ప్రపంచ రికార్డు సృష్టించింది. ముఖ్య అతిథులు ఈ ప్రపంచ రికార్డు సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు మరియు పతకాలను అందజేశారు. చర్చి సభ్యులందరూ ఆనందంగా పాల్గొని, ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకున్నారు.



# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరిన మధుర నగర్ కాలనీవాసులు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

సీతాఫల్మండి డివిజన్ మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మచారి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకను అందజేయడం జరిగింది. కాలనీవాసుల సమస్యలు ముఖ్యంగా సీసీ కెమెరాలు గురించి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సమస్యలను తెలుసుకుని త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజు సాగర్, కాలనీ సభ్యులు ఈశ్వరయ్య,రామ్ రెడ్డి,సంజీవరెడ్డి, శ్రీధర్,ఎల్లయ్య గౌడ్, భాను ప్రకాష్, మహేష్,హనుమంతు ముదిరాజ్, దేవుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగ పాణి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గంలో తన ఎంపీ నిధులనుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని, అనేక సమస్యలకు పరిష్కారం చూపాడని తెలిపారు.

# దుప్పల్లి గ్రామంలో రహదారి సమస్యలు

**వలిగొండ, విశాలభారతి:**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రజలు రహదారి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి ప్రధాన మార్గంగా ఉపయోగించే రహదారి పూర్తిగా గోతులు, నీటిమడుగులతో నిండిపోయి దయనీయ పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ రహదారి మడుగులమయమై రెండు చక్ర వాహనాలు, ఆటోలు, బండి రవాణా సరిగా సాగడం కష్టసాధ్యమవుతోంది. రోజువారీగా ఈ రహదారిని ఉపయోగించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఎవరైనా జారి పడే ప్రమాదం ఎప్పుడూ ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడినప్పుడల్లా వాహనాలు మడుగుల్లో ఇరుక్కుపోవడం సాధారణమైందని వారు చెబుతున్నారు. ఈ సమస్యపై ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు గోడు వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకుని రహదారి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. దుప్పల్లి గ్రామానికి తక్షణ రహదారి అభివృద్ధి అత్యవసరమని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు యూరియా అందించాలి

### బిజెపి నేత రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్

**సికింద్రాబాద్, విశాలభారతి :**



యూరియా కృత్రిమ కొరతతో తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% వంచేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమయానికి యూరియాను అందించడంలో విఫలమవ్వడం, ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించడం విషయంలో భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది అన్నారు. రైతులు రోజూ యూరియా కోసం కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిలబడి వేచిచూసినా.. ఆఖరుకు కొంతమంది ఖాళీ చేతులతోనే వెళ్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి , కాంగ్రెస్ కేబినెట్ మంత్రులు ఎప్పటికీ రైతులకు హామీలు ఇస్తూనే ఉంటారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని చెబుతున్నా.. మరోవైపు రైతులకు ఎందుకు ఇబ్బందులు తతెత్తుతున్నాయని రవి ప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా నిల్వల వివరాలను వెల్లడించి, నిల్వలను బ్లాక్ మార్కెట్‌కి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.



# జర్నలిస్టు బుచ్చిరెడ్డి కుమార్తె వస్త్రాలంకరణ వేడుక

### వేడుకకు హాజరైన మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు

**మేడిపల్లి, విశాలభారతి:**

మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ సభ్యుడు క్విక్ టుడే దినపత్రిక ఎడిటర్ బుచ్చిరెడ్డి కుమార్తె వస్త్రాలంకరణ వేడుక ఎన్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ నాయకుల, స్నేహితుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకి ప్రెస్ క్లబ్ సభ్యులు, గోడిసెల సోమయ్య, నాగభూషణ చారి, నవీన్ చారి, కిషోర్, అరుణ్, రాంబ్రహ్మం,రఘు, మల్లేష్ పాల్గొన్నారు.

# మధురానగర్ కాలనీలో పర్యటించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా మధురానగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కాలనీలోని మంచినీటి పైప్‌లైన్, విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు, సరిపడా ఇంటర్నల్ పోల్స్ లేకపోవడం, విద్యుత్ తీగలు కిందికి ఉండడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నట్లు నివాసితులు కార్పొరేటర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండటం వల్ల కొంత అభివృద్ధి ఆలస్యమైనప్పటికీ, గత నాలుగున్నర సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమల్, సంక్షేమ సంఘం సభ్యులు శ్రీశైలం, రవీందర్, కిరణ్, రవి, రమేష్, నరేష్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ఆజాద్ యూత్ గెట్ టు గెదర్

**తిరుమలగిరి,విశాలభారతి:** ఆదివారం రోజున తిరుమల మండలం తొండ గ్రామంలో ఆజాద్ యూత్ వారు గెట్ టుగెదర్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అందరూ పాల్గొని తమ యొక్క వ్యక్తిగత అభిప్రాయాన్ని, సుఖసంతోషాలను నలుగురితో పాలుపంచుకొని కలకాలం ఇలాగే ఉండాలని కోరుకున్నారు.